

హైదరాబాద్ వార్త

## భరతజాతి కీర్తిని చాటిచెప్పింది బిజెపినే : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** ఆపరేషన్ సిందూర్ ద్వారా భారతజాతి కీర్తిని ప్రపంచం నలుమూలల చాటిచెప్పిన ఘనత కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీకి దక్కిందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో హుస్సేన్‌సాగర్ వైపు తరలి వెళుతున్న గణనాధులకు శనివారం అంబర్‌పేట నియోజకవర్గ భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి వేదిక వద్దకు వచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సురక్షి తమైన చేతులలో భారతదేశం ఉందని ప్రపంచంలోనే అగ్రగామిగా భారతదేశ నిలవడానికి ఇంకా ఎంతో దూరం లేదని తెలిపారు. 11 రోజులు అంగరంగ వైభవంగా పూజలు అందుకొని అత్యంత భక్తిశ్రద్ధలతో గణనాధుని పూజించుకొని గంగమ్మ ఒడి చేర్చడానికి తీసుకొని వెళ్తున్న ఆ భక్తులందరి పైన విగ్నేశ్వరుని ఆశీర్వాదాలు ఉండాలన్నారు. ఈ కార్యక్రమానికి భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సికింద్రాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ జి.ఆనంద్‌గౌడ్, పార్టీ నేతలు లంకల దీపక్ రెడ్డి, డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు, అచ్చిని రమేష్,గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.



గణనాథులకు స్వాగతం పలుకుతున్న కిషన్‌రెడ్డి

# వినాయకా సెలవిక!

## వెల్లువెత్తిన నిమజ్జనోత్సాహం
## జనసంద్రమైన సాగర తీరం

**గంగమ్మ ఒడికి చేరిన ఖైరతాబాద్ మహాగణపతి**

**రాష్ట్రం నలుమూల నుంచి తరలివచ్చిన భక్తజనం**



భారీ క్రేన్‌తో ఖైరతాబాద్ గణేశుని గంగమ్మ ఒడికి చేర్చుతున్న దృశ్యం

### ఖైరతాబాద్ మహాగణపతి శోభయాత్ర ఇలా...

శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా ఈసారి ఖైరతాబాద్ గణనాథుడు నీరాజనాలందుకున్నాడు. 11 రోజుల పాటు భక్తుల పూజలు అందుకున్న మహా గణపతి నిమజ్జన ప్రక్రియను చూసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు బారులుతీరారు. దీంతో నగర నడిబొడ్డున సాగర ప్రాంతం జన సందోహంగా మారింది. మహా గణపతి శోభాయాత్ర కూడా ఘనంగా కొనసాగింది.

- ఉదయం 8 గంటలకు శోభాయాత్ర ప్రారంభం
- 10కి రాజ్‌దూత్ సర్కిల్‌కు ప్రవేశం
- 10.45కి టెలిఫోన్ భవన్‌కు చేరిన మహా గణపతి
- 11 గంటలకు తెలుగు తల్లి ఫ్లై ఓవర్
- 11.20కి తెలంగాణ సచివాలయం ముందుకు
- 11.40 ఎన్టీఆర్ గార్డెన్స్ వద్దకు చేరిన శోభాయాత్ర
- 11.45 బాహుబలి క్రేన్ వద్దకు చేరిక
- 12.05 మహా గణపతికి మహా హారతి, ఆతర్వాత వెల్డింగ్ పనులు
- 1.20 హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం ప్రారంభం
- 1.45 నిమజ్జనం ముగింపు

### అర్ధరాత్రి తర్వాతా నిమజ్జనం

నిమజ్జనోత్సవాలకు తరలి వచ్చిన భారీ భక్తజన సందోహంతో రహదారులు పోటెత్తాయి. ఖైరతాబాద్ విగ్రహం నిమజ్జనం తర్వాత కొద్దిగా తగ్గుముఖం పట్టారు ఆ తర్వాత సాయంత్రం 4 గంటల నుంచి భక్తుల రద్దీ క్రమంగా పెరిగింది. బాలాపూర్ వినాయకుడి విగ్రహంతోపాటు నగరం నలువైపుల నుంచి తరలివచ్చిన విగ్రహాల నిమజ్జనం వేడుకలు అర్ధరాత్రి తర్వాత కూడా కొనసాగాయి. దీంతో ట్యాంక్‌బండ్, మిగతా 3లో

**హైదరాబాద్,సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** అశేష భక్తజనం జేజేలు పలకగా..భక్తిపారవశ్యంతో బై బైలు చెప్పగా..కన్నుల పండువగా శోభాయాత్ర సాగగా..దారిపొడవునా 'గణపతి బప్పా మోరియా' నినాదాలు మారమోగగా..నగరమే జన సాగరమై కదిలి రాగా..హుస్సేన్‌సాగర తీరం..భక్తజన హారంలా మారిన వేళ..గణనాధులు గంగమ్మ ఒడికి చేరుకున్నారు. నిమజ్జనోత్సవం వెల్లివిరిసింది.కేరింతలతో నగరం మార్మోగింది.బ్యాండ్ మేళాలు, డీజేలు, తీన్మార్ స్టెప్పులు, కోలాటాలతో యువత,పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. జన ఉత్సాహం వెల్లువెత్తింది. శనివారం నగరం గణపతి బప్పా మోరియా నినాదాలతో మార్మోగింది. అబాల గోపాలం సాగరం బాటపట్టింది. నగర వ్యాప్తంగా తొమ్మిది రోజులపాటు ఘనమైన పూజలందుకున్న గణనాధులు భక్తకోటి ఆనందోత్సాహాల నడుమ గంగమ్మ ఒడిలో ఒదిగిపోయారు.

నిమజ్జనోత్సవం సందర్భంగా ఉదయం నుంచే నగరం అధ్యాత్మిక శోభను సంతరించుకుంది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే విగ్రహాలు..ఆట పాటలు, నృత్య ప్రదర్శనలతో శోభాయమీనమైంది. శనివారం ఉదయమే బయలుదేరిన ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జన వేడుకలు మధ్యాహ్నం సమయంలో ముగిశాయి. వెళ్ళిరావయ్య గణపయ్య, మళ్ళీ రావయ్యా లంబోదరా అంటూ ఖైరతాబాద్ సప్తముఖ మహాగణపతిని భక్తులు గంగమ్మ ఒడికి సాగనంపారు. గణేష్ ఉత్సవ సమితి సభ్యులు ఒక ప్రణాళిక ప్రకారం ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంతో అనుకున్న సమయానికే నిమజ్జనం గావించారు. వేలాది మంది భక్తులు జయజయధ్వానాలు చేస్తుండగా ఎన్టీఆర్ మార్గ్‌లోని 4వ నంబర్ క్రేన్‌వద్ద బడా గణేశుడి నిమజ్జనం చేశారు. అంతకు ముందు ఉత్సవ కమిటీ సభ్యులు ఉదయం ఆరు గంటలకే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆతర్వాత ప్రారంభమైన మహా గణపతి శోభాయాత్ర అత్యంత వైభవంగా సాగింది. మార్గమధ్యంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా చేయడంలో అధికారులు సఫలీకృతమవడంతో మధ్యాహ్నానికే హుస్సేన్‌సాగర్ వద్దకు చేరుకుంది.69 అడుగుల భారీ విగ్రహం నీటిలో మునిగిపోయింది. అశేషభక్తుల పూజలందుకున్న బడా గణేషుడి నిమజ్జనం దిగ్విజయంగా పూర్తి చేశారు.

### సిఎం సడన్ సర్‌ప్రైజ్

గణేశ్ నిమజ్జనాలను సిఎం రేవంత్‌రెడ్డి స్వయంగా పరిశీలించారు. హుస్సేన్‌సాగర్ వద్ద వేడుకల కోలాహలం మధ్య అకస్మాత్తుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎలాంటి షెడ్యూల్ లేకుండా ప్రత్యక్షమై అందరినీ ఆశ్యర్యపరిచారు. సిఎంను చూడగానే అక్కడున్న భక్తులు ఆశ్యర్యపోతూ అభివాదం చేశారు. ఈ సందర్భంగా భాగ్యనగర్ ఉత్సవ సమితి వేదికపై నుంచి ప్రజలకు అభివాదం చేసిన సిఎం భక్తులతో కలిసి 'గణపతి బప్పా మోరియా' అని నినాదాలు చేసి అందర్ని ఆకట్టుకున్నారు. అనంతరం క్రేన్ నంబర్ 4 వద్ద నిమజ్జనం ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. నిమజ్జనం ఏర్పాట్ల గురించి సిఎంకు జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి వివరించారు. అన్ని విభాగాల సిబ్బందిని ఆయన అభినంధించారు.నిమజ్జనాలు పూర్తయ్యే వరకు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సిబ్బందికి సూచించారు. భక్తులు, సందర్శకులు ఇళ్లకు క్షేమంగా చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు.



ట్యాంక్‌బండ్ వద్ద నిమజ్జనం తీరును కలెక్టర్‌తో సమీక్షిస్తున్న సిఎం రేవంత్

**ఏరియల్ సర్వేలో మంత్రి, ఉన్నతాధికారులు..**



ఏరియల్ సర్వే నిర్వహిస్తున్న మంత్రి పొన్నం ఫొటోలో కలెక్టర్, సిపి, కమిషనర్


నగరంలోని గణేష్ నిమజ్జనం నేపథ్యంలో హుస్సేన్‌సాగర్‌తో పాటు పలు ప్రాంతాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు ఏరియల్ సర్వే నిర్వహించారు. శనివారం సాయంత్రం నిర్వహించిన ఈ ఏరియల్ సర్వేలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల విజయలక్ష్మి ్మ, డిజిపి డాక్టర్ జితేందర్,సిపి సివి ఆనంద్, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిలు ఉన్నారు.

**కిక్కిరిసిన మెట్రో రైల్ ...**

నగరంలో వినాయక నిమజ్జనం సందర్భంగా నగరంలోని మెట్రో స్టేషన్‌లన్నీ ఫుల్‌గా కనిపించాయి. హుస్సేన్‌సాగర్‌లో జరిగే నిమజ్జన వేడుకలను తిలకించేందుకు వచ్చే భక్తులకోసం ప్రభుత్వం ప్రత్యేక రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేసింది.అందుకు బస్‌సర్వీసులు, ఎంఎంటిఎస్, మెట్రో సర్వీసులను ప్రత్యేకంగా నడిపించింది. ఈనేపథ్యంలో మెట్రో మర్గాల గుండా హుస్సేన్‌సాగర్ వద్దకు చేరుకునే వారి సంఖ్య వేలల్లో ఉండటంతో అన్ని రూట్లలో మెట్రోలు కిక్కిరిసి పోయాయి. ముఖ్యంగా ఖైరతా బాద్ మెట్రో స్టేషన్ వద్ద విపరీతమైన రద్దీ ఏర్పడింది. రద్దీని కంట్రోల్ చేయలేకపోయిన మెట్రో అధికారులు మెట్రో స్టేషన్ గేట్లను మూసివేశారు. ప్రతి పదినిమిషాలకోసారి మాత్రమే గేట్లను ఓపెన్ చేసి పరిమిత సంఖ్యలో ప్రయాణికులను లోపలికి వదిలారు.

### గ్రేటర్‌లో 2.54 లక్షల విగ్రహాలు నిమజ్జనం

గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా శనివారం రాత్రి వరకు దాదాపు 2లక్షల 54వేల 685 విగ్రహాలకు నిమజ్జనం పూర్తయినట్లు జిహెచ్‌ఎంసి అధికారులు ఓప్రకటనలో తెలిపారు. అందులో జోన్‌లవారీగా ఎల్‌బినగర్ -34 287, చార్మినార్ -18791, ఖైరతాబాద్ 50,203, శేరిలింగంపల్లి -38136, కూకట్‌పల్లి -58847, సికింద్రాబాద్- 32,256 విగ్రహాలను నిమజ్జనం చేసినట్లు పేర్కొన్నారు.



హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనానికి ర్యాలీగా తరలివస్తున్న ఏకదంతులు

### ఆకట్టుకున్న ఆపరేషన్ సిందూర్ గణపయ్య



-ఇండియన్ ఆర్మీ యూనిఫామ్‌లో చేతిలో తుపాకీ పట్టుకున్న గణేషుడి విగ్రహం చూసిన భక్తులు భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు.
-ఆపరేషన్ సిందూర్ సమూనాలోని వినాయకుడు నిమజ్జనానికి తరలి వచ్చారు.

### హైడ్రా టీం గస్తీ

**సహాయక చర్యల్లో 51 డీఆర్‌ఎఫ్ బృందాలు**

హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా జరిగిన గణేష్ నిమజ్జనంలో హైడ్రా సేవలందించింది. నగరంలోని అన్ని చెరువుల వద్ద జరుగుతున్న నిమజ్జన కార్యక్రమాలను పర్యవేక్షి ంచింది. హుస్సేన్ సాగర్, సరూర్‌నగర్, ఐడీఎల్, కాప్రా, స మిగతా 3లో



లడ్డూ ధరించిన కీర్తి రిచ్‌మండ్ విల్లాస్ గణపయ్య

## లడ్డూ వేలంలో పోటా పోటీ

**కీర్తి రిచ్‌మండ్ విల్లాస్ లంబోదరుడి లడ్డూ రూ.2.32 కోట్లు**

**బాలాపూర్ లడ్డూకు రూ.35 లక్షలు**

**భళా బడంగ్‌పేట్ గణేష్ లడ్డూ రూ.7.10 లక్షలు**

2,3 పేజీల్లో



వేలంలో బాలాపూర్ గణేష్ లడ్డూను పొందిన లింగాల దశరథ గౌడ్



గణనాథుడి శోభాయాత్రలో సందడి చేస్తున్న గుడిమల్కాపూర్ నవోదయా కాలనీ యూత్

### తీన్మార్ నృత్యాల హోరు
### విఘ్నేశ్వరుడి ఊరేగింపులో యూత్ జోష్

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** గణపతి బొప్పా మోరియా..ఆదా లడ్డూ చోరియా.. జైబోలో గణేష్ మహారాజ్‌కీ అనేభక్తుల నినాదాలతో..శంకర్ జీకా బేటా.. పానీమే బైటా అనే పాటలతో గురువారం నగరమంతా మారుమ్రోగింది. భజాభజంత్రీల చప్పుల్లు, భక్తుల నినాదాలు,ఆటలపాటలతో జంటనగరాలు హోరెత్తాయి. పిల్లల నుంచి పెద్దలవరకు..మాస్ నుంచి క్లాస్ వరకు అందరూ నిమజ్జనశోభయాత్రలో పెద్దఎత్తున పాల్గొన్నారు. కేవలం ఆఖరిరోజైన గురువారమే కాదు. గణేష్‌నిమజ్జనం ప్రారంభమైన మూడోరోజు నుంచి నగరంలో యువతీ యువకులు జోష్ ఎక్కువగా కనిపించింది. ప్రత్యేకించి యువతులు, పిల్లలు, ఈసారి మగవాళ్లతో పోటీపడ్డారు. కొన్నిచోట్ల ఊరేగింపులలో కేవలం ఆడపిల్లల హడావిడీ అధికంగా మిగతా 3లో



గత ఏడాది లడ్డూను దక్కించుకున్న శంకర్‌రెడ్డి దంపతులను బంగారు గొలుసుతో సన్మాసిస్తున్న దృశ్యం

### బాలాపూర్‌లో ఆధ్యాత్మిక వైభవం

**సరూర్‌నగర్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** ప్రఖ్యాత బాలాపూర్ గణేష్ శోభాయాత్ర కనుల పండువగా జరిగింది. నవరాత్రులు పూజలందుకున్న లంబోదరుడి నిమజ్జన శోభాయాత్రను బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి వారు సాంప్రదాయంగా ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా నిర్వహించారు. తెల్లవారు జామున ఉత్సవ సమితి ఆధ్వర్యంలో తుది పూజలు చేసిన అనంతరం బాలాపూర్ పురవీధుల్లో శోభాయాత్రను జరిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు, లడ్డూ వేలంలో ప్రఖ్యాతి గాంచిన ఇక్కడి వినాయకుడి శోభాయాత్రకుమహేశ్వరం డిసిసి సునీతారెడ్డి, ఎసిపి జానకీరెడ్డిల ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. లడ్డూ వేలం ముగిసిన తర్వాత పాతబస్తీ గుండా బాలాపూర్ గణేషుడిని నిమజ్జనార్థం ట్యాంక్‌బండ్‌కు తరలించారు.

# ఉత్సవోత్సాహం

## గణేశ్ నిమజ్జన వేళ నగరమంతా సందడి వాతావరణం

భక్తుల ఆటపాటలతో శోభాయాత్ర

గణపయ్య విగ్రహాలతో దారులన్నీ హుస్సేన్ సాగర్ వైపు..


నవోదయ కాలనీలో ఆనంద తన్మయత్వంతో నృత్యం చేస్తున్న భక్తులు


గుడిమల్కాపూర్ అభయాంజనేయస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన గణేశ్ విగ్రహానికి శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం


ఫీవర్ ఆస్పత్రి వద్ద భక్తులకు ఆహార ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సతీమణి కావ్య కిషన్‌రెడ్డి. చిత్రంలో డాక్టర్ న్.గౌతంరావు, ఎన్.అమృత, మధుసూదన్‌యాదవ్ తదితరులు


భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్న గోల్నాక కార్పొరేటర్ దంపతులు దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ దంపతులు


నిమజ్జన ఏర్పాట్లపై స్థానిక నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్


బషీర్‌బాగ్‌లో ప్రసాదాన్ని పంపిణి చేస్తున్న భగవాన్ వ్యాస్


ట్యాంక్‌బండ్ వద్ద కేరింతల నడుమ ఊరేగింపుగా వస్తున్న యువత


ముషీరాబాద్‌లోని గణపతి మండపాన్ని సందర్శించిన టిడిపి నేత సాయిబాబా


ఫీవర్ హాస్పిటల్ చౌరస్తాలో అన్నదానం వితరణ, గణపతులకు స్వాగత వేదికపై కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిని సన్మానిస్తున్న గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ దంపతులు


వాటర్ బాటిళ్లు పంపిణి చేస్తున్న రామచంద్రారెడ్డి, శ్రీధర్ తదితరులు


పాట్ మార్కెట్‌లో పూజలు చేస్తున్న మోండా కార్పోరేటర్ కొంతం దీపిక



లక్ష్మీగణపతి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న బిఆర్ఎస్ రాష్ట్ర నేత శ్రీనివాసరావు


మంత్రాల చెరువులో నిమజ్జనం చేస్తున్న దృశ్యం


బోయిన్‌పల్లి రాజధాని హౌజింగ్ కాలనీ గణేష్ మండపంలో పూజలు చేస్తున్న జంపన ప్రతాప్ తదితరులు


రహమత్‌నగర్ చౌరస్తాలో గణేష్ లడ్డూను కైవసం చేసుకున్న సురేష్ ముదిరాజ్


మోటార్ ట్రాలీపై ట్యాంక్‌బండ్‌కు గణేశ్‌ను తరలిస్తున్న దృశ్యం


సబ్జిమండి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని వద్ద ప్రత్యేక పూజలందుకున్న లడ్డును రూ. 3 లక్షలకు కైవసం చేసుకున్న పిట్టల సుజన్

**హైదరాబాద్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** గణేష్ నిమజ్జన వేడుకలు శనివారం వైభవంగా జరిగాయి. నల్లకుంట, ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో భక్తులకు అన్నదాన ప్యాకెట్లు పంపిణి చేశారు. బిజెపి సీనియర్ నాయకుడు మధుసూదన్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సతీమణి కావ్య కిషన్‌రెడ్డి, బిజెపి సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు, నల్లకుంట కార్పొరేటర్ ఎన్.అమృతలు భక్తులకు అన్నదాన ప్యాకెట్లు పంపిణి చేశారు. ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్‌లు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం హుస్సేన్‌సాగర్‌కు ప్రత్యేక వాహనాలపై వెళ్లే గణనాథులకు కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ దంపతులు స్వాగత వేదికపై నుండి పూల వర్షం కురిపించారు. శివానందనగర్‌లో స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు బిల్డర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని భక్తులకు అన్నదానం నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ నిజ్జన వేడుకల తీరుపై స్థానిక నాయకులు, అధికారులతో మాట్లాడారు.

**కెపిహెచ్బి కాలనీ :** కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ 35 బ్లాక్ వద్ద లడ్డును వెంకటేశ్వర నగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి లక్ష్మణ్ 1,81,000 రూపాయలకు దక్కించుకున్నారు. అలాగే గల్లా పెట్టిని సంక్షేమ సంఘం కోశాధికారి సిహెచ్ హనుమంతరావు రూ.51 వేలకు పాడుకున్నారు. అనంతరం గణనాథుని ఊరేగింపు అట్టహాసంగా జరిగింది. కూకట్‌పల్లి బిజెపి కార్యాలయ ప్రాంగణం నందు ప్రతిష్టించిన బొజ్జ గణపతి నిమజ్జనం వైభవంగా జరిగింది. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కమిటీ చైర్మన్ నాయినేని సూర్యప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు. మరోవైపు టీమ్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లిలో అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సౌజన్యం వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు భక్తులకు స్వయంగా వడ్డించారు.

**నిజాంపేట్ :** నిజాంపేట్ జర్నలిస్టుకాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి మండపం వద్ద లడ్డూవేలం పాట, క్రీడల పోటీలలో గెలుపొందిన బాలలు, మహిళలకు బహుమతుల ప్రదానం కార్యక్రమాలు జరిగాయి. అనంతరం కోలాటాలు, సినిమాపాటల నృత్య ప్రదర్శన, పురవీధులగుండా గణపయ్య ఊరేగింపు అత్యంతశోభాయమానంగా జరిగింది. జర్నలిస్టుకాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు అస్కాని మారుతీసాగర్, వర్కింగ్ ప్రసిడెంట్ ముక్కర్ల లాలయ్య తదతరులు విజేతలకు బహుమతులు ప్రాదానం చేశారు. అనంతరం బాచుపల్లి పోలీస్‌స్టేషన్ సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు.

**సైఫాబాద్ :** జై బోలో గణేష్ మాహారాజ్‌కి జై, గణపతి బప్పా మోరియా అంటూ భక్తులు బషీర్‌బాగ్ నుంచి లిబర్టి వరకు శోభాయాత్ర నిర్వహించారు. వివిధ అకృతుల్లో రూపొందించిన వినాయక విగ్రహాలను వినాయక సాగర్‌వైపుకు తీసుకెళ్లి గంగమ్మ తల్లి ఒడికి చేర్చారు. నిమజ్జన కార్యక్రమాన్ని తిలకించడానికి హైదరాబాద్ నుంచే కాకుండా వివిధ జిల్లాల నుంచి వచ్చిన భక్తులు రావటంతో ఈ ప్రాంతం అంతా కిటకిటలాడింది. శనివారం ఉదయం 5 గంటల నుంచి అర్ధరాత్రి వరకు శోభాయాత్ర కొనసాగింది. దారి పొడువున వివిధ సంస్థలు, ప్రభుత్వం భక్తులకు అల్పహారాలు, వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వేలాది మంది పోలీసులు బందోబస్తును నిర్వహించారు. బషీర్‌బాగ్‌లో గణపతి నిమజ్జనం కార్యక్రమాన్ని పురస్కరించుకుని గత 29 సంవత్సరాలుగా సిక్వాల్ బ్రహ్మణ సమాజ్ మూడు రోజుల పాటు శ్రీవిఘ్నేశ్వరుడి ప్రసాదాన్ని లక్షలాది మంది భక్తులకు పంపిణి చేస్తున్నామని సమాజ్ అధ్యక్షుడు భగవాన్‌వ్యాస్ చెప్పారు.

**కంటోన్మెంట్ :** గణేష్ నవరాత్రి ముగింపు వేడుకలను పురస్కరించుకొని శనివారం 6వ వార్డు బోయిన్‌పల్లి రాజధాని హౌజింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణేష్ మండపంలో కంటోన్మెంట్ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు చెన్న కేశవులు, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, ఉపాధ్యక్షులు జైహింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. సీతారాంపూర్‌లో శివ పంచాయత హనుమాన్ దేవాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ ప్రారంభించారు. గణేష్ నవరాత్రి నిమజ్జనం వేడుకలను పురస్కరించుకొని కంటోన్మెంట్ 6వ వార్డు రాజదాని కాలనీ, భరత్ ఎవెన్యు కాలనీ, హెచ్ఏఎల్ కాలనీ, బోయిన్‌పల్లి మార్కెట్, డైమాండ్ పాయింట్ పరిసర ప్రాంతాల్లోని విఘ్నేశ్వరుడి గణపతి మండపాల్లో కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మధ మల్లికార్జున్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బానుక మల్లికార్జున్, అధికార ప్రతినిధి బి.ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. గణేష్ నవరాత్రి వేడుకలను పురస్కరించుకొని కంటోన్మెంట్‌లోని అర్జున్ నగర్, ఇందిరమ్మ నగర్, బాలంరాయి, బొల్లారం, వైఎంసీఏ నప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల్లో ఏర్పాటు చేసిన పూజల్లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ పాల్గొన్నారు.

**సైఫాబాద్:** వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకుని శనివారం హిమాయత్‌నగర్‌లో బిజెపి నాయకుడు కేశ బోయిన శ్రీధర్ ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులకు ఉచితంగా 12 వేల వాటర్ బాటళ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, బిజెపి నాయకులు పి.ప్రసాద్, నర్సింగ్‌ముదిరాజ్, మాధవి, శ్రీనివాస్, కేశబోయిన కవిత తదితరులు పాల్గొన్నారు.

**చిక్కడపల్లి :** గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆర్టీసిక్రాస్‌రోడ్స్ లక్ష్మీగణపతి దేవాలయంలో శనివారం బిఆర్ఎస్ రాష్ట్ర నేత ఎంఎన్. శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం చైర్మన్ మారిశెట్టి నరసింగ రావు, ఈవో లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మెహిదీపట్నం:** ప్రభాతవార్త : కార్వాన్ సబ్జి మండి లో గంగపుత్రసంఘం గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక లడ్డు వేలంను శనివారం నిర్వహించారు. ఈ వేలంలో పిట్టల సుజన్ పాల్గొని రూ. 3 లక్ష్యలకు లడ్డును కైవసం చేసుకున్నాడు. నవరాత్రుల పాటు గణ నాధుని వద్ద ప్రత్యేక పూజలందుకున్న లడ్డు నాకు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు దోర్తుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆనందేశి వేణు బాబు, గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు నాసా సుధాకర్, ప్రధాన కార్యదర్శి గుర్రం సత్యనారాయణ, కట్ట శ్రీకాంత్, కోశాధికారి చింత శ్రీకాంత్ గణేష్ ఉత్సవ సమితి మరియు గంగపుత్ర సంఘం సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# దేశంలోనే రికార్డు

**కీర్తి రిచ్‌మండ్ విల్లాస్ లంబోదరుడి లడ్డూ రూ.2.32 కోట్లు**

**వేలం పాటలో దక్కించుకున్న బాల్ గణేష్ టీం**

**పేద విద్యార్థుల చదువులకు కేటాయిస్తున్నామని ట్రస్టు ప్రతినిధులు వెల్లడి**


రికార్డు బ్రేక్ చేసిన మహిమాన్విత వినాయకుడి లడ్డూ ఇదే

రిచ్‌మండ్ విల్లాస్‌లో లంబోదరుడి లడ్డూను దక్కించుకున్న బాల్ గణేష్ టీం సభ్యులు సంబురాలు చేసుకుంటున్న దృశ్యం

**నార్సింగి, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిదిలోని కీర్తి రిచ్‌మండ్ విల్లాస్‌లో ప్రతిష్టించిన లంబోదరుడి లడ్డూ దేశంలోనే రికార్డు ధర పలికింది. పోటా పోటీగా సాగిన లడ్డూ వేలం పాటలో నాలుగు టీంలు పోటీ పడగా బాల్ గణేష్ టీం ఏకంగా రూ.2.కోట్ల 32.లక్షలకు కైవసం చేసుకుంది. ఈ విషయం ప్రసార సాదనాల ద్వారా తెలుసుకున్న ఇతర ప్రాంతాల గణేష్ భక్తులు ఒక్కసారిగా కీర్తి రిచ్‌మండ్ విల్లాస్ లడ్డూ ధర గురించి చర్చించు కుంటున్నారు. మొత్తం దేశంలోని భక్తజనులందరి చూపును ఒక్కసారిగా తమ వైపుకు తిప్పుకున్నారు కీర్తి రిచ్‌మండ్ విల్లాస్ భక్తులు. ప్రతీ ఏటా ఇక్కడ లడ్డూ వేలం కోట్లల్లోనే పలుకుతుండడం విశేషం. గత సంవత్సరం సైతం ఈ విల్లాలో ప్రతిష్టించిన మట్టి గణపతి మహిమాన్విత లడ్డూ కోటి.79.లక్షలు పలికింది. ఈ సంవత్సరం తన రికార్డును తానే తిరగరాస్తు ఏకంగా రూ.2.కోట్ల 32.లక్షలు పలికింది.

**వేలం పాటలో నాలుగుటీంలు పోటీ**


ఈ సంవత్సరం చోటాభీం, బాల్‌గణేష్, శక్తి మాన్, బాహుబలి 4.టీంలు లడ్డూ వేలం పాటలో పాల్గొన్నాయి. 3.గంటల పాటు నాలుగు టీంలు పోటాపోటీగా లడ్డూ వేలం పాడాయి. చివరికి రూ.2.కోట్ల 32.లక్షలకు బాల్ గణేష్ టీం దక్కించుకుంది. ఒక్కో టీం నుంచి 25 మంది చొప్పున 4.టీంల నుంచి మొత్తం 100.మంది భక్తులు ఈ వేలం పాటలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. గత ఆరేళ్ల నుంచి కీర్తి రిచ్‌మండ్ విల్లాస్‌లోని వినాయకుడి లడ్డూ వేలం పాట ద్వారా వచ్చిన డబ్బులను "ఆర్.వి దియా ఛారిటేబుల్ ట్రస్టు"కు ఇస్తున్నారు. ఈ ట్రస్టు ప్రతినిధులు దేశంలోని అన్ని ప్రాంతాలలో అన్ని మతాలకు చెందిన పేద విద్యార్థుల చదువులకు కేటాయిస్తూ వస్తున్నారు. ఈ ట్రస్టులో ఆడ,మగా అందరూ సమానంగా పని చేస్తున్నారు.


ఈ సందర్భంగా కీర్తి రిచ్‌మండ్ విల్లాస్ ప్రతినిధిలు మాట్లాడుతూ... హైదరాబాద్‌లోని అభ్యుదయ చెవిటి విద్యార్థుల ప్రత్యేక పాఠశాలకు రూ.1,41,101, బాల్ వికాస్ ఎడ్యుకేషనల్ సొసైటీలోని వికలాంగ విద్యార్థులకు రూ.1,70,921, ఉత్తర కాశీలోని గంగా వ్యాలీ ఎడ్యుకేషనల్ ట్రస్టుకు రూ.3.లక్షలు అందజేశామన్నారు. మేడ్చెల్‌లో జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో రూ.4,92,447తో వివిధ అభివృద్ధి పనులు చేయించామన్నారు. అలాగే ధారా ఫౌండేషన్‌లో ఉంటున్న అనాథ. పేద విద్యార్థులకు ప్రతీ నెలా రూ.12.వేల విలువైన కిరాణా సామాగ్రిని గత ఐదేళ్లుగా అందిస్తున్నామని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో ఉన్న మాతృదేవోభవ ట్రస్టులో ఉంటున్న అనాథ పిల్లలకు ప్రతీ నెలా 15.వేల విలువ చేసే కిరాణా సామాగ్రిని అందిస్తున్నట్లు తెలిపారు. గంగా వ్యాలీ ఎడ్యుకేషన్ ట్రస్టు పరిధిలో నడుస్తున్న హ్యాపీ బై నేచర్ స్కూల్‌కు బస్సును, వాటర్ కూలర్‌ను, రైస్ ఇండియా ఫౌండేషన్ కు బ్లాంకెట్‌లు, స్లీపింగ్ బాగ్‌లు, వరదలు వచ్చిన ప్రాంతాలలో ప్రథమ చికిత్స కిట్‌లు, కలాం ఫౌండేషన్‌కు రేషన్ కిట్లు, మూసీ పరివాహక ప్రాంతాలలోని వరద బాధితులకు రేషన్ కిట్లు, నాసా ఫౌండేషన్‌కు వాటర్ సంప్ ప్రాజెక్టు, జాగృతి అంధుల పాఠశాలకు ఆహారం, కిరాణా సామాగ్రి, ప్రజ్వల ఆసుపత్రి పిల్లల బ్లాక్‌కు సౌర నీటి ఆర్.ఓ వ్యవస్థ, హీటర్, ఫ్యూచర్ ఫౌండేషన్‌కు పైకప్పు పునరుద్దరణ ప్రాజెక్టు, జిమ్మెదారి ఫౌండేసన్‌కు జంతు సంక్షేమం కోసం వేలం పాటల ద్వారా వచ్చిన డబ్బులు ఖర్చు చేసినట్లు వివరించారు.

**ఏటేటా పెరుగుతున్న లడ్డూ ధర**

కీర్తి రిచ్‌మండ్ విల్లాస్‌లోని భక్తులు 2020 నుంచి లంబోదరుడి లడ్డూ వేలం పాటను ప్రారంభించారు. 2020లో 18.లక్షలు, 2021లో 32.లక్షలు,2022లో 65.లక్షలు, 2023లో కోటి.20 లక్షలు, 2024లో కోటి 79 లక్షలు, 2025లో 2 కోట్ల 32 లక్షలు చొప్పున ధర పలికాయి.

**చార్మినార్:** హైదరాబాద్ పాతబస్తీలో శనివారం శ్రీ గణేష్ నిమజ్జనం మహా శోభా యాత్ర అత్యంత వైభవంగా జరిగింది. గౌలిపుర, అలియాబాద్, ఛత్రినాక, ఉప్పుగూడ, కందికల్‌గేట్, దూద్‌బౌలి, పురానాపూల్, కిషన్‌బాగ్, ఘాన్సీ బజార్, పెట్లాబుర్జు, యాకుత్‌పుర, మీరాలంమండి, సుల్తాన్‌షాహితో పాటు పలు ప్రాంతాలు నుంచి నిమజ్జనానికి తరలి వెళ్లిన శ్రీ గణేష్ విగ్రహాలు చార్మినార్ వద్ద సామూహిక నిమజనం ఊరేగింపులో కలిసి వెళ్లాయి. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్వర్యంలో చార్మినార్ వద్ద ఏర్పాటు చేసిన వేదిక నుంచి పలువురు ప్రముఖులు నిమజ్జనానికి తరలి వెళ్లిన గణనాధులకు స్వాగతం పలికారు. శనివారం మధ్యాహ్నం 2 గంటల.20 నిమిషాలకు ఆపరేషన్ సింధూర్ గణేష్ విగ్రహం మొదట చార్మినార్‌కు చేరుకుంది. చార్మినార్, గుల్జారాహౌస్, ఫత్తర్ గట్టి, మదీనా ప్రాంతాలు మీదుగా నిమజ్జనం ఊరేగింపు హుస్సేన్ సాగర్‌కు చేరుకుంది. పలు స్వచ్ఛంధ సంస్థలు నిమజ్జనానికి తరలి వెళ్లిన వినాయక విగ్రహాలకు స్వాగతం పలికారు. భక్తులకు పలు రకాల ప్రసాదాలు పంపిణీ చేశారు. నిమజ్జనం సందర్భంగా దక్షిణ మండలం పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. వాటర్ వర్క్స్ తరుపుర వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశామని చందూలాల్ బారాదరి డిజిఎం అబ్దుల్ హకీం తెలిపారు.


ముద్దులొలుకుతూ తరలి వస్తున్న గ్రీనరీ గణపతి


సాతంరాయి గణేష్ లడ్డూను లక్షా.పది వేల రూపాయలకు కైవసం చేసుకున్న రవీందర్ గౌడ్


పూజ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాంకర్ పాల్


హైదర్షాకోట్‌లోని లక్ష్మీనరసింహా స్వామి ఆలయంలో ప్రతిష్టించిన గణపయ్య పూజలో పాల్గొన్న పుర ప్రముఖులు జనార్ధన్‌రెడ్డి, నర్సిహ్మారెడ్డి, మల్లారెడ్డి, రాజేందర్‌రెడ్డి తదితరులు


పీరంచెరువు గ్రామంలో లడ్డూను రూ.3లక్షల 2.వేలకు దక్కించుకున్న కొండా బ్రదర్స్ దృశ్యం


లంబోదరుడి లడ్డూను రూ.లక్షా 20.వేలకు కైవసం చేసుకున్న భక్తులు రాంప్రసాద్, విష్ణు, హరీష్ తదితరులు


నార్సింగి మున్సిపల్ ఖానాపూర్ గ్రామంలో ఏకదంతుడి లడ్డూను రూ.14.26 లక్షలకు దక్కించుకున్న మస్కూరి గోపాల్ ముదిరాజ్


వైఎంసీఏ గణేష్ మండపంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

## పండుగలు సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయి

**- సాయి రాఘవేంద్రరావు**



వక్రతుండా వినాయక దాండియా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహాన్ని నిమజ్జనానికి తరలిస్తున్న సాయి రాఘవేంద్రరావు తదితరులు

**మలక్ పేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** పండుగలు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని ముసారాంబాగ్ ఫ్రెండ్స్ కాలనీ వక్రతుండా వినాయక దాండియా ఉత్సవ సమితి నిర్వాహకులు సాయి రాఘవేంద్రరావు పేర్కొన్నారు. వక్రతుండ వినాయక దాండియా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహాన్ని మేన తాళాలు డబ్బు వాయిద్యాలు నడుమ భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, గోవర్ధన్, పవన్ కుమార్, ఆశీష్, కేశవ్, వంశీ, శ్రీనివాస్ ,విశాల్, నాగేశ్వరరావు, వేదానంద్, చైన్ సింగ్ పాల్గొన్నారు.

## రూ. 2.20 లక్షల ధర పలికిన గణేష్ లడ్డు

**లడ్డూను దక్కించుకున్న లింగాల శ్రీనివాస్ గౌడ్**



రూ.2.20 లక్షలకు గణేష్ లడ్డూని దక్కించుకున్న లింగాల శ్రీనివాస్ గౌడ్ దంపతులనును అభినందిస్తున్న ఉత్సవ సమితి నిర్వాహకులు

**మలక్ పేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** గడ్డి అన్నారం గణేష్ ఉత్సవ సమితి గౌడ బస్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం లడ్డు రూ.2. 20 లక్షల ధర పలికింది. మూసారాంబాగ్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ గౌడ్ వేలం పాటలో గణేష్ లడ్డూను రూ.2. 20 లక్షలకు దక్కించుకున్నాడు. దీంతో నిర్వాహకులు గణేష్ లడ్డూను లింగాల శ్రీనివాస్ గౌడ్ దంపతులకు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గొట్టిపర్తి శ్రీనివాస్ గౌడ్, గొట్టిపర్తి సుధీర్ గౌడ్, మాదుగుల శ్రీనివాస్ గౌడ్, లింగాల హరి గౌడ్, రామాంజనేయులు గౌడ్ , ప్రవీణ్ గౌడ్, వినయ్ గౌడ్, వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### భరద్వాజ కాంప్లెక్స్ వద్ద భక్తులకు అన్న ప్రసాద వితరణ



అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న చకిలం చైతన్య భరద్వాజ్, రమ్య, సౌమ్య, శివకుమార్ జైస్వాల్ తదితరులు

**మలక్ పేట,సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** గణేష్ నిమజ్జనాన్ని పురస్కరించుకొని ముసారాంబాగ్ భరద్వాజ కాంప్లెక్స్ వద్ద కీర్తిశేషులు చకిలం మంజుల జ్ఞాపకార్థం చకిలం చైతన్య భరద్వాజ్, చకిలం వెంకటేశ్వరరావు ల ఆధ్వర్యంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చకిలం రమ్య, సౌమ్య, రవితేజ, కార్తిక్, రాధ, ఉర్వి, నిర్వి, శివకుమార్ జైస్వాల్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### రికార్డు ధరకు లడ్డు సొంతం చేసుకున్న అనురాధ పటేల్




**మేడిపల్లి , సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సాయి మహారాజా విహార్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గణేష్ లడ్డూ వేలంపాట రికార్డు స్థాయిలో జరిగింది.సాయి మహారాజా విహార్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు ఎం నరేష్ గౌడ్ ,జనరల్ సెక్రెటరీ సిహెచ్రాజా విహార్ గణేష్ కూర్చో సమితి అధ్యక్షుడు నరేష్ గౌడ్ మాట్లాడుతూ... ఆశీస్సులు ప్రజల అందరి మీద ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆరోగ్యాలతో ఉండాలని కోరారు .మాధవి పటేల్ ,ట్రెజరర్ పరమేశ్వరి నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వినాయక లడ్డూ వేలం పాట నిర్వహించారు.ఈ వేలం పాటలో చింతపండు అనురాధ పటేల్ రూ.1,86,001 కి లడ్డూ దక్కించుకున్నారు.వినాయక నిమజ్జనం వైభవంగా నిర్వహించనట్లు తెలిపారు. నరేష్ గౌడ్ మాట్లాడుతూ ...విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సంతోషాలతో ఉండాలని కోరారు . ఈ కార్యక్రమంలో విజేందర్, ప్రభాకర్ రెడ్డి, సారంగపాణి, వెంకటేష్, శివానంద్,రమేష్ ,మోహన్ రెడ్డి, రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులను సన్మానించిన మాజీ కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి



**మేడిపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త ;** ఉపాధ్యాయ దినోత్సవం పునస్కరించుకొని పీర్జాదిగుడా మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 25 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి డా, సర్వేపల్లి రాధాక్రిష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలు వేసి,ప్రైమరీ,హైస్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరిని పూలబొకే అందించి శాలువాతో సన్మానించి ఉపాధ్యాయుల పట్ల తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ ... సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని కొనియాడారు. అనంతరం పాఠశాలలోని విద్యా వాలంటీర్లకు దొంతిరి హరి శంకర్ రెడ్డి గౌరవ వేతనం ప్రధానోపాధ్యాయులు సత్య ప్రసాద్ సమక్షంలో అందించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్ , ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, 25వ డివిజన్ నాయకులు రవీందర్ రెడ్డి, విజయ్ కుమార్, యాదగిరి, శివరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు .

## మాసబ్ చెరువు కట్టపై వినాయక నిమజ్జన ఏర్పాట్లు పర్యవేక్షించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**తుర్కయంజాల్ సెప్టెంబర్ 6,ప్రభాతవార్త** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మాసబ్ చెరువు వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను శనివారం ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జనానికి విచ్చేసిన గణనాథులకు ఎమ్మెల్యే పూజలు చేసి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుంచి మాసబ్ చెరువుకు పెద్ద ఎత్తున గణనాథులను తీసుకువస్తారని, వినాయక నవరాత్రుల సందర్భంగా మాసబ్ చెరువులో దాదాపు 500 గణనాథులను నిమజ్జనం చేశారని మున్సిపల్ అధికారులు తెలిపారనీ అన్నారు. అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పలు శాఖల అధికారులతో సమీక్ష చేసి అనంతరం పలు వినాయకుల విగ్రహాలను నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి లోటు లేకుండా ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని అధికారులకు తెలియజేశారు. ఆదిభట్ల ఇన్స్పెక్టర్ ,పోలీస్ స్టేషన్ వారు బందోబస్తు చర్యలు చేపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ వైస్ చైర్మన్, డిసిసిబి చైర్మన్ కొత్త కుర్మా సత్తయ్య, మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్, కమిషనర్ అమరేందర్ రెడ్డి, డీ ఈ బిక్షపతి, ఏఈ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్, టిపిసిసి సభ్యులు మాజీ కౌన్సిలర్ కాకుమాను సునీల్,మాజీ కౌన్సిలర్లు కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య, మర్రి మాధవి మహేందర్ రెడ్డి, మేతరీ అనురాధ దర్శన్, నారని కవిత శేఖర్ గౌడ్, నాయకులు, కొంతం వెంకట్ రెడ్డి ( జానీ ) హెల్త్ డిపార్ట్మెంట్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య నగర్ గణనాథుడి లడ్డూలు రూ.1.33లక్షలు



గణనాథుడి లడ్డూతో భూపాల్‌రెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** వినాయక చవితి సందర్భంగా నిత్య పూజలు అందుకున్న గణనాథుడి లడ్డూల వేలం పాటలు జోరుగా కొనసాగాయి. బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ షిర్డీ సాయిబాబ దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన గణనాథుడి పెద్ద లడ్డూను రూ.82 వేలకు కాలనీ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు పి.భూపాల్‌రెడ్డి దక్కించుకున్నారు. చిన్న లడ్డూను రూ.51 వేలకు బి.నర్సింహ యాదవ్ దక్కించుకున్నారు. పట్టు వస్త్రాలను రూ.20 వేలకు ఆర్.జనార్ధన్‌రెడ్డి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సంజీవరెడ్డి, మాజీ అధ్యక్షుడు జలంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**లక్ష్మీనగర్‌లో..**

ఐఎస్ సదన్ డివిజన్ లక్ష్మీనగర్‌లోని శ్రీ షిర్డీ సాయిబాబ మందిరంలో ఏర్పాటు చేసిన గణనాథుడి మొదటి లడ్డూను రూ.1,15,111కు సాయి ప్రసిద్ధి, సాయి సమృద్ధి, సాయి కళ్యాణి, చంద్రశేఖర్‌లు దక్కించుకున్నారు. రెండవ లడ్డూను రూ.51,111కు రాంబాబు కవిత, మూడవ లడ్డూను రూ.15 వేలకు సాత్విక్, రాఘవేందర్, లావణ్యలు దక్కించుకున్నారు.

**మాధవనగర్ కాలనీలో..**

చంపాపేట డివిజన్ మాధవనగర్ కాలనీలో శ్రీ రామ్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి పెద్ద లడ్డూను రూ.68వేలకు సాయికృష్ణ, రెండవ లడ్డూను రూ.27 వేలకు అమల గోపాల్ ముదిరాజ్ దక్కించుకున్నారు.

**గణనాథుడి మండపం వద్ద....**

ఐఎస్ సదన్ డివిజన్ బిజెపి ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడి మండపం వద్ద గణనాథుడి లడ్డూను రూ.2. 65 లక్షలకు అమ్మిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి దక్కించుకున్నారు.

## ఉప్పల్‌లో భారీ ఊరేగింపుతో నిమజ్జనానికి తరలిన గణనాథులు



రామంతాపూర్‌లో నిమజ్జనానికి విగ్రహాలకు స్వాగతం పలుకుతున్న ఆర్య వైశ్య సంఘం నేతలు, స్థానికులు



నిమజ్జనానికి తరలివెళుతున్న గణనాథులకు స్వాగతం పలుకుతున్న రామంతాపూర్ గౌడ సంఘం నేతలు

**ఉప్పల్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని ఉప్పల్, రామంతాపూర్, హబ్సిగూడ, చిలుకా నగర్ తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన గణనాథులు శనివారం భారీ ఊరేగింపు మధ్య నిమజ్జనానికి తరలివెళ్లాయి. ఉప్పల్ భాగ్యనగర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నల్ల చెరువు కట్ట వద్ద భారీ స్వాగత వేదిక ఏర్పాటు చేశారు. భాగ్యనగర్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ కన్వీనర్ ఎల్లగొని ప్రకాష్ గౌడ్, కో కన్వీనర్‌లు వర్కల రాజేందర్ గౌడ్, చిలుగూరి శ్రీకాంత్, డివిజన్ ఇంచార్జీ ఈదులకంటి నవీన్ గౌడ్, జిహెచ్ఎంసి ఇంచార్జ్ రావుల అఖిలేష్ గౌడ్, మీడియా ఇంచార్జీ దువ్వాల రమేష్, వాహనాల రవాణా ఇంచార్జీ శ్రీరామ్,విజయ్ భారీ స్వాగతం వేదిక ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక వేడుకలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి నేతలు మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్, రావుల బాలకృష్ణ గౌడ్, బొంగు రమేష్ గౌడ్, డాక్టర్ శిల్పా రెడ్డి, మార్నెని ఫణిందర్, రెడ్డిగారి దేవేందర్ రెడ్డి, సింగారం కార్తీక్, బోరంపేట మురళి కృష్ణ, తీగ విట్టల్ రావు,నామ శ్రవణ్,దువ్వల రమేష్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు పార్టీల నేతలు పాల్గొని గణనాథులకు పూలు చల్లి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు నిర్వహించారు. జలమండలి అధికారులు మంచినీటి ప్యాకెట్లు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ఉత్సవ కమిటి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


**రామంతాపూర్‌లో..**

రామంతాపూర్‌లోని పలు ప్రాంతాల్లోని గణనాథులు భారీ ఎత్తున నిమజ్జనోత్సవానికి ర్యాలీగా తరలివెళ్లాయి. రామంతాపూర్ గణేశంష్ ఉత్సవ సమితి నిర్వాహకులు తిండేరు హనుమంతరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ కక్కిరేణి చేతన, మహిళా మోర్చ అధ్యక్షురాలు డా.శిల్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి నేతలు గాదె నాగరాజు, కన్వీనర్ సోమ శ్రీనివాస్, కొత్తపల్లి రమేష్, మేకపోతుల రమేష్, ఎం.రామరావు, శివాజీ యూత్ అసోసియేషన్ నేతలు వార్ల బాలరాజు, వీరారెడ్డి, కులకర్ణి, కోఆర్డినేటర్లు తిండేరు సురేఖ, స్రవంతి, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా రామంతాపూర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బోనగిరి శ్రీనివాసులు గుప్త, కోశాధికారి వూరే నాగేష్ గుప్త,సహాయ కార్యదర్శి యెనిశెట్టి కొండయ్య గుప్త, మీడియా ఇంచార్జీ కొత్తపల్లి రమేష్ గుప్త, సలహాదారులు సంబు పాండయ్య గుప్త, ఉపాధ్యక్షులు పల్లెర్ల భిక్షపతి గుప్త, బోనగిరి శ్రావణ్ కుమార్ గుప్త, జూలూరి విజయ్ కుమార్, దారం వెంకటేరాజ్ గుప్త, ముఖ్యకార్యనిర్వహక కార్యదర్శులు విశ్వనాదజ గుప్త, మంజునాదజ గుప్త, రాజు గుప్త, ప్రకాష్ గుప్త తదితరులు పాల్గొన్నారు అదే విధంగా రామంతాపూర్ గౌడ సంఘం, వీరశైవ లింగాయత్ సంస్థ నేతలు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా గణనాథులకు స్వాగతం పలికారు.

**చిలుకానగర్‌లో..**


భాగ్యనగర్ ఉత్సవ సమితి చిలుకానగర్ శాఖ ఆధ్వర్యంలో సమితి అధ్యక్షుడు సంఘిస్వామియాదవ్ ఆధ్వర్యంలో భారీ స్వాగత వేదిక ఏర్పాటు చేశారు. వద్ద స్వాగత వేదిక ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షుడు రామరాజుయాదవ్, కృష్ణారెడ్డి, జగదీష్ జోషి, తదితరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత వేదిక వద్ద మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, గోనె అంజయ్య, పర్వేష్‌సింగ్, తెలంగాణ సంపత్, అజయ్ గుప్త తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

### హబ్సిగూడలో ఆకట్టుకున్న 141 కేజీల గణపతి లడ్డూ




గణపతి లడ్డూ దక్కించుకున్న ఆర్.జగన్‌మోహన్‌రెడ్డి,గాదె సునీల్ తదితరులు

**రామంతాపూర్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** ఉపహబ్సిగూడ రవీందర్ నగర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ (సి బ్లాక్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 141 కేజీల లడ్డూ గణపతి ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంటోంది. అసోసియేషన్ సభ్యులు గాదె సునీల్ కుమార్, ఎస్.శిరీష్, పి.శ్రీనివాసులు,, జె. సాయి, బి. బాబు, బి. మల్లేష్, శ్రీహరి, ఇ. రాకేష్, ఆర్. సతీష్ కుమార్, ఎం. అభినవ్, ఎం. రాజు, కె. రామ్, ఎ. స్వామి, జి. నవీన్, ఎం.సిద్ధార్థ్, ఎస్,జయ ప్రకాష్, కె. నర్సింగ్, ఎ. పృథ్వీరాజ్,ఎస్. రాకేష్, ఆర్. ప్రవీణ్, జి. అభినవ్, బి. ప్రవీణ్, ఆర్. ఆనంద్ కుమార్, జి. నరసింహ, ఎస్.విష్ణు, ఇ. చందు, కె.శ్రవణ్, ఆర్ విష్ణు, ఇ. శ్రీకాంత్, మహేందర్, ఆర్.చిన్ను, బి. సాయి వర్ధన్, పి. శివ సాయి, చిరంజీవి, పి. నరేష్, రాజేష్, గణేష్,ఎ. సాయినాదజ్ తదితరుల ఆధ్వర్యంలో భారీ గణనాథుని విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం గణపతి లడ్డూ వేలం పాటను నిర్వహించారు. శ్రీ సంతోషిమాత, సాంబాబా ఆలయం కోశాధికారి ఆర్.జగన్ మోహన్‌రెడ్డి రూ.2లక్షల 16 వేలకు దక్కించుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతి ఏటా వినాయక చవితి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, కాలనీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



రామంతాపూర్‌లో శ్రీలక్ష్మి గణపతి ఫ్రెండ్స్ లడ్డూను రూ.ఆరు లక్షల 66 వేలకు దక్కించుకున్న జంధ్యాల శ్రీనివాస్ దంపతులు, బండారు వెంకట్రావ్ తదితరులు



గణేష్ టెంపుల్ చౌరస్తా వద్ద నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథులకు స్వాగతం పలుకుతున్న వనస్థలిపురం ఆర్యవైశ్య సంఘం నాయకులు.



రామంతాపూర్ సత్యనారాయణస్వామి ఆలయంలో టీం విఘ్నరాజా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేష్ మండపంలో రూ. 27 వేలకు లడ్డూ దక్కించుకున్న బెజ్జం రాజుగుప్తా తదితరులు

## వినోభానగర్‌లో ఘనంగా వేంకటేశ్వరస్వామి తిరుకల్యాణం



**నేరెడ్‌మెట్, సెప్టెంబం6,ప్రభాతవార్త** సైనిక్‌పురి వినోభా నగర్‌లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రవణ నక్షత్ర మహోత్సవం సందర్భంగా తిరుకల్యాణం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణం ఈ సందర్భంగా మంగళవాద్యాలు, వేద మంత్రోచ్ఛరణలతో మార్మోగి భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పింది.తదనంతరం గణేశ మండపంలో నవరాత్రుల సందర్భంగా విఘ్నేశ్వరుడి ఉత్సవ విగ్రహానికి వేసిన లడ్డూ, నోట్ల దండలు, శేషవస్త్రాల వేలంపాటను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి లడ్డూని యంసాని వెంకటేష్ దంపతులు రూ.2,11,000కి, నోట్ల దండలను ఇల్లెందుల సంతోష్ దంపతులు రూ.1,00,000కి, శేషవస్త్రాలను గుబ్బా హరీష్ దంపతులు రూ.12,116కి దక్కించుకున్నారు. గత సంవత్సరం లడ్డూని అత్తెల్లి రామనాథం కుటుంబం రూ.2,15, 116కు కైవసం చేసుకున్న విషయం గుర్తుచేసుకోవచ్చు. వేలం పాట అనంతరం భక్తులు విఘ్నేశ్వరుని విగ్రహంపై కలశాలతో పవిత్ర జలాలు పోసి నిమజ్జన కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం దేవస్థాన పాలక మండలి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరగగా, 500 మందికి పైగా భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని వేంకటేశ్వరస్వామి, విఘ్నేశ్వరుని కృపాశీస్సులు పొందారు.ఈ మహోత్సవాల్లో పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, జీవితకాల సభ్యులు, దాతలు విశేషంగా పాల్గొన్నారు

### ప్రశాంత్ నగర్ గణేశుడి లడ్డును రూ.5,01116లకు దక్కించుకున్న శంకర్ రెడ్డి దంపతులు



**వనస్థలిపురం. సెప్టెంబర్.6.ప్రభాతవార్త.** ప్రశాంత్ నగర్ కాలనీ మండపంలో ప్రశాంత్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా గణపతి దగ్గర భక్తి శ్రద్ధలతో నవరాత్రుల పూజలందుకున్న పవిత్ర లడ్డుని అసోసియేషన్ యూత్ గ్రౌండ్ లో మహాప్రసాదం లడ్డు వేలం నిర్వహించడమైనది, కాలనీ వాసులు, పెద్దలు, మహిళలు మరియు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ప్రసాదాన్ని దక్కించుకోవాలని అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు, ఈ లడ్డు పోటీలో ప్రశాంత్ నగర్ కి చెందిన ప్రముఖ బిల్డర్ దంపతులు శ్రీ భీరం శంకర్ రెడ్డి శ్రీలతా రెడ్డి గార్లు 5,01,116/ ( ఐదు లక్షల ఒక వెయ్యి నూట పదహార్లు) కి దక్కించుకున్నారు, ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ బాలాజీ , కార్యదర్శి కరుణాకర్ రెడ్డి, గుర్రం గోపాల్ రెడ్డి , యుగంధర్ రెడ్డి నందా రెడ్డి ,క్రిష్ణమూర్తి , ఘంటా శేషు , సుదర్శన్ రెడ్డి, విగ్రహదాత శ్రీకాంత్ మరియు హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నేలపాటి రామారావు , కార్యదర్శి లగ్గోని శ్రీధర్ గౌడ్ , కోశాధికారి అశోక్ కుమార్ , రవి కాంత్ సభ్యులు , దామోదర్ రెడ్డి , కోటి శ్రీనివాసరావు , జిఎస్ఆర్ మూర్తి (రాము),యువిఎన్ బాబు జానకిరామ్, బి.మాధవరావు , జయసింహ, హర్షిత్ పాల్గొన్నారు.


## ఘనంగా గణనాథుడి నిమజ్జనం



చంపాపేటలో ప్రసాదం పంపిణీ చేస్తున్న సామ సుందర్‌రెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథులకు కర్మన్‌ఘాట్, చంపాపేట, ఐఎస్ సదన్, సైదాబాద్‌లలో ఏర్పాటు చేసిన స్వాగత వేదికల నుండి వివిధ పార్టీల నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. గణనాథుల శోభాయాత్రలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. శోభాయాత్ర ఆద్యంతం సందడిగా భక్తి ప్రపత్తులతో కొనసాగింది. చంపాపేటలో యాకుత్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి సామ సుందర్‌రెడ్డి పులిహోర ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

## గణేష్ ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయి: గౌర విజయకాంత్



గణేష్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న నిర్వాహకులు గౌర విజయకాంత్, అనుముల భరత్ కుమార్ తదితరులు.

**మలకపేట సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** గణేష్ ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని ముసారాంబాగ్ యువశక్తి నిర్వాహకులు గౌర విజయకాంత్, అనుముల భరత్ కుమార్ లు పేర్కొన్నారు. ముసారాంబాగ్ లో వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మేళ, తాళాలు, డప్పు వాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా గణేష్ విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు కార్యక్రమంలో పలువురు నాయకులు, పాల్గొన్నారు.



తుర్కయంజాల్ మున్సిపాలిటీలో శ్రీ వేణుగోపాల స్వామి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూను సమరెడ్డి జంగారెడ్డి 1,65,000 రూపాయలకు లడ్డును కైవాసం చేసుకున్నారు.



గాయత్రీ భవన్ లో ఏర్పాటు చేసిన గణనాథుడుకి పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

### గంగమ్మ ఒడికి చేరుతున్న గణనాథులకు ఘన స్వాగతం

**-కొత్తపేటలో భారీ స్వాగత వేదిక**

**-వందలాది విగ్రహాలకు పూల స్వాగతం**



గణపతులకు స్వాగతం పలుకుతున్న వేదికపై దేప భాస్కర్‌రెడ్డి, పున్న గణేష్ నేత

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** నవరాత్రుల పూజలు పూజలందుకొని గంగమ్మ ఒడిలోకి బయలుదేరిన గణనాథుడికి పూల జల్లులతో ఘనంగా వీడ్కోలు పలికారు. కొత్తపేట చౌరస్తాలో గణేష్ నిమజ్జన ఉత్సవాలల్లో భాగంగా వివిధ ప్రాంతాలల్లోని గణేష్ మండపాల నుండి నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథులకు అఖిలపక్ష గణేశ్ నిమజ్జన ఉత్సవ కమిటీవారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత వేదిక వద్ద కమిటీ గౌరవ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత నేతృత్వంలో ఘనస్వాగతం పలికారు. టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై స్వాగత వేదిక పైనుంచి వివిధ కాలనీలకు వస్తున్న గణపతులకు ఘనస్వాగతం పలికారు. వినాయకుడి భక్తి పాటలు పాడుతూ వేదిక వద్ద భక్తులు నృత్యాలు చేస్తూ గణనాథుడిని గంగమ్మ ఒడి చేరుతున్న విగ్రహాలకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గణేష్ నిమజ్జన ఉత్సవ కమిటీ అధ్యక్షులు బండి మధుసూదన్‌రావు, గౌరవఅధ్యక్షులు పున్న గణేష్‌నేత, నల్లెంకీ ధనరాజ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి జలగం జగన్నాథం, హంస భాస్కర్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పందుల వెంకటేష్‌గౌడ్,నాగేష్, కృష్ణరెడ్డి, నర్సింగ్, అక్బర్, నబి, గంటి నాగేష్ పాల్గొన్నారు.

## మహాధర్నాను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాజశేఖర్‌మాదిగ

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** వికలాంగుల పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8న నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు కొమ్ము రాజశేఖర్‌మాదిగ విజ్ఞప్తి చేశారు. ఎమ్మార్పీఎస్ అధినేత,పద్మశ్రీ మందకృష్ణమాదిగ, ఎల్బీనగర్ ఇన్చార్జి బత్తిన సుధాకర్‌మాదిగ ఆదేశాల మేరకు కొత్తపేట డివిజన్ ఎస్ఆర్ఎల్‌కాలనీలో వికలాంగుల చేయూత పెన్షన్ దారుల చైతన్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవికలాంగుల పెన్షన్ రూ.6వేలకు, వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, అన్ని రకాల చేయూత పెన్షన్లు రూ.4వేలకు పెంచాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మందకృష్ణమాదిగ పిలుపు మేరకు ఈ నెల 8న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నాకు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మొండికత్తి పరశురాములు, ధర్మారపు అశోక్, ఇరుగు నాగరాజ్,ఇరుగుచంటి రవి, విహెచ్పిఎస్ నాయకులు చిత్తలూరి వేణుగౌడ్, బర్పటి ఎల్లన్న, పెన్షన్‌దారులు, వికలాంగుల చేయూత పెన్షన్‌దారులు పాల్గొన్నారు.

## వినాయకుడికి ఎమ్మెల్యే మర్రి పూజలు



**మల్కాజిగిరి సెప్టెంబరు6,ప్రభాతవార్త :** వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని దయానంద్ నగర్ గౌతం నగర్ మల్లికార్జున నగర్ గోపాల్ నగర్ జ్యోతి నగర్ మిర్జాలగూడ ఇందిరా నెహ్రూ నగర్ రామాంజనేయ నగర్ తదితర ప్రాంతాలలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి సందర్శించి గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### వినాయక నిమజ్జనంలో ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు



గణనాథుడిని నిమజ్జనానికి తీసుకువెళ్తున్న చిన్నారులు

**సైదాబాద్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** గణనాథుడి నిమజ్జన శోభాయాత్రకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో చంపాపేట, సైదాబాద్ మెయిన్ రోడ్లు కిటకిటలాడాయి. నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథులను చూడడానికి చిన్నారులు తమ తల్లిదండ్రులతో రోడ్లపైకి చేరుకుని ఆసక్తిగా శోభాయాత్రను తిలకించారు. మరికొంత మంది చిన్నారులు ఇన్ని రోజులు తాము పూజలు నిర్వహిం చిన గణనాథుడి విగ్రహాలను భుజాలపై, తలపై పెట్టుకుని శోభాయాత్రలో పాల్గొన్నారు.

## గణపతి వేడుకల్లో అన్నదానం



శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న ప్రశాంత్‌ముదిరాజ్,

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఎల్బీనగర్ నియోజకవర్గం బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు పోల్కం ప్రశాంత్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో చైతన్యపురిలో భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. భారతీయ మిత్రమండలి అసోసియేషన్ సౌజన్యంతో ప్రతిరోజు గణపతికి నిత్య పూజలు చేశారు. అన్నదానం కార్యక్రమానికి బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వన్‌పల్లి శ్రీనివాసరెడ్డి, తెలంగాణ జేఏసీ కన్వీనర్ పోల్కం లక్ష్మీనారాయణముదిరాజ్ భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు బత్తుల సుమన్‌గౌడ్, జిల్లా ఆఫీస్ సెక్రటరీ ఎడ్ల అమరేష్‌ముదిరాజ్, శ్రీధర్‌గౌడ్, అవినాష్, జయతేజ, మహేందర్‌యాదవ్, పోల్కం ప్రసన్నకుమార్, భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.